విశాలాంధ్ర కృష్ణా జిల్లా

పవన్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-గన్నవరం: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శనివారం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి విచ్చేశారు. ఆయనకు జిల్లా నాయకులు తమ్మిశెట్టి వాసు, చిమాట రవి వర్మ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. పవన్ గన్నవరం నుంచి రోడ్ మార్గమున మంగళగిరి వెళ్లారు.

తక్కువ వడ్డీకే రుణాలు

విశాలాంధ్ర - గుడివాడ : తక్కువ వడ్డీకే వ్యాపారులకు రుణాలు అందజేస్తామని గోదావరి - కృష్ణ (జీకే) కో ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ చైర్మన్ మేడూరి జీవనవెంకట్రావ్ అన్నారు. స్థానిక కొత్తిబొమ్మ సెంటర్‌లోని సొసైటి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ, తమ బ్యాంక్‌లో రోజువారి డిపాజిట్ పథకం, వ్యాపార, ఉజ్వల రుణాలు అందిచడం జరుగుందన్నారు. డబుల్ డిపాజిట్ పథకం ద్వార ఆరు ఏళ్లలో పెట్టుబడి రెట్టింపు అవుతుందన్నారు. చిరు వ్యాపారులకు స్వల్ప వడ్డీతో రుణాలు అందిచడం జరుగుతుందన్నారు. బ్రాంచ్ మేనేజర్ జి.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర-కూచిపూడి: న్యూఢిల్లీలో త్వరలో నిర్వహించే 49వ జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ గణిత, వైజ్ఞానిక, పర్యావరణ ప్రదర్శనలకు గైడ్‌గా వ్యవహరించిన మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు మేకా రాణిని జిల్లా విద్యాశాఖ అధికారిణి తహేరా సుల్తానా శనివారం శాలువతో సత్కరించారు. గణిత అంశాన్ని రూపొందించిన విద్యార్థిని జే సింధుని సైతం అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. డీఈవో మాట్లాడుతూ, బందరు డివిజన్ నుంచి మూడు అంశాలు జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఆనందదాయకమన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకట శ్రీధర్ పాల్గొన్నారు.

జగదీశ్వర స్వామి సేవలో 'జంపాల' దంపతులు

విశాలాంధ్ర- ఘంటసాల: మండల కేంద్రమైన ఘంటసాలలో వేంచేసి ఉన్న భౌద్ధ మ్యూజియం , బౌద్ధ స్తూపం , జలధీశ్వర స్వామి దేవాలయం శ్రీకాకుళంలో శ్రీకృష్ణ దేవరాయలు ఆముక్తమాల్యద రాసిన ప్రాంతాన్ని , శ్రీకాకుళేశ్వర స్వామి దర్శనాన్ని తానా మాజీ అధ్యక్షులు డాక్టర్ జంపాల చౌదరి , అరుణ దంపతులు శనివారం సందర్శించారు . టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి రాజా , జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, శ్రీకాకుళంలో ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు తదితరులు జంపాల దంపతులను శాలువతో సన్మానించారు .

రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్ జాబితాలు

విశాలాంధ్ర, గుడ్లవల్లేరు: మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో ఈ-క్రాప్ జాబితాలను ప్రదర్శించామని ఏవో లోయ సునీల్ శనివారం చెప్పారు. రైతులు తమ సాగు వివరాలను నమోదు చేసుకున్నా రని తెలిపారు. పంట నష్టపరిహారంతో పాటు ధాన్యానికి గిట్టుబాటు ధర, పంటల భీమా సదుపాయం కలుగుతుందని వెల్లడించారు. ఈ క్రాప్ నమోదులోని తప్పొప్పులను రైతులు సరిచూచుకోవాలని సూచించారు. ఈ నెల 31లోగా వ్యవసాయ సహాయకుల ద్వారా వీటిని సరిదిద్దుకోవా లని కోరారు. వడ్లమన్నాడు ఇన్‌ఛార్జ్ కార్యదర్శి చండిక ఉమా మహేశ్వరరావు, జిల్లారైతు సలహా మండలి సభ్యులు పెన్నేరు ప్రభాకరరావు రైతులు పాల్గొన్నారు.

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
సి/515, కనకియా జిలియన్, ఎల్‌బిఎస్ రోడ్ & సిఎస్‌టి రోడ్ జంక్షన్, బికెసి అనెక్స్, ఈక్వినోక్స్ దగ్గర, కుర్లా (వెస్ట్), ముంబాయి-400070, మొబైల్: +91 8148107201 / బోర్డ్: + 91 022 26544000, ఇ-మెయిల్: karthi.govindasamy@omkaraarc.com

స్వాధీన ప్రకటన అనుబంధం-IV (స్థిరాస్థి కొరకు) రూల్ 8(1)

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత ఋణ సదుపాయంపై పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీతో సహా నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ॥ 1,08,38,177.51 పై॥ (అక్షరములా ఒక కోటి ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల నూట డెబ్బై ఏడు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే)** ప్లస్ ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత/ సహ ఋణగ్రహీతలు / తనఖాదారులు/హామీదారులు : శ్రీ విజయ శారథి ఫార్మ, శ్రీ వెంకట రమణ సుందరరావు యక్కాల, శ్రీమతి అన్నపూర్ణ సత్యవతి యక్కాల** వారిని కోరుతూ తేది. **12-11-2021** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

తదుపరి, రికార్డులో ఉన్నవి ఏమనగా SARFAESI చట్టం నియమాలు క్రింద ఓంకార PS 06/2021-22 యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పేరున అంతర్లీనమైన సెక్యూరిటీలతో సహా పైన పేర్కొన్న ఋణగ్రహీతలు / ఋణ ఖాతాపై గల పూర్తి బకాయి పడిన డెట్ యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు వడ్డీని ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ (IBL), ఒరిజినల్ క్రెడిటార్ కేటాయించినారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("The SARFAESI Act, 2002") యొక్క సెక్షన్ 3 క్రింద అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ)తో రిజిస్టర్డు అయిన మరియు కంపెనీల చట్టం, 1956 యొక్క నియమాలు క్రింద ఇన్‌కార్పొరేట్ అయిన కంపెనీ, ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్) దీని CIN No U67100TZ2014PTC020363 మరియు రిజిస్టర్డు ఆఫీస్ : 9, ఎమ్.పి.నగర్, మొదటి వీధి, కొంగునగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607 మరియు కార్పొరేట్ ఆఫీస్ : సి/515, కనకియా జిలియన్, ఎల్‌బిఎస్ రోడ్ మరియు సిఎస్‌టి రోడ్ జంక్షన్, బికెసి అనెక్స్, ఈక్వినోక్స్ దగ్గర, కుర్లా వెస్ట్, ముంబాయి-400070 వద్ద కలిగియుండి ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్) వారి పేరున గల డెట్ / ఫైనాన్షియల్ అసెట్స్ యొక్క సదరు అసైన్‌మెంట్‌ను అనుసరించి ఇండస్‌ఇండ్ బ్యాంక్ (IBL) యొక్క shoes లోకి ప్రవేశించింది మరియు సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు పూర్తి బకాయిల రికవరీ కొరకు అధికారం ఇవ్వబడినది.

ఋణగ్రహీత/ సహ ఋణగ్రహీతలు / తనఖాదారులు/హామీదారులు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద తేది. 12-11-2021 నాటి నోటీసు ప్రకారం మొత్తం చెల్లించుటలో విఫలమైనారు. SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ -సెక్షన్ (12) క్రింద నియమించబడిన ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదవవలసిన సదరు (చట్టం) లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారములతో దిగువ వివరించిన సెక్యూర్డ్ అసెట్స్ / స్థిర / చరాస్థులను **26-10-2022న** స్వాధీనం తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు / తనఖాదారులను ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా ఓంకార PS 06/2021-22 యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ : సి/515, కనకియా జిలియన్, ఎల్‌బిఎస్ రోడ్ మరియు సిఎస్‌టి రోడ్ జంక్షన్, బికెసి అనెక్స్, ఈక్వినోక్స్ దగ్గర, కుర్లా వెస్ట్, ముంబాయి-400070 వారికి చెల్లింపు చేయు సంపూర్ణ తేదీ నాటికి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత ఋణ సదుపాయంపై పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీతో సహా నోటీసులో పేర్కొన్న మొత్తం **తేది. 30-09-2022 నాటికి రూ॥ 1,19,41,567.19 పై॥ (అక్షరములా ఒక కోటి పంథొమ్మిది లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల అరవై ఏడు రూపాయల పంథొమ్మిది పైసలు మాత్రమే)** ప్లస్ ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం నియమాలను అనుసరించి మీకు సంబంధిత సమయంలోగ మీ సెక్యూర్డు ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా ఋణగ్రహీతను కోరడమైనది.

పైన పేర్కొన్న ఖాతాలోని మా కంపెనీకి అసెట్స్ / హైపొథికేటెడ్ / అసైన్డ్ చేసిన / ఛార్జ్ / తాకట్టు పెట్టిన ఆస్తుల యొక్క వివరాలు మరియు స్వాధీనం తీసుకున్న వివరాలు క్రింద పేర్కొన్నబడినవి.

స్థిరాస్థి వివరాలు : షెడ్యూలు ఆస్తి -1 : యక్కల వెంకటరమణ సుందరరావు తండ్రి శ్రీ వెంకట సుబ్బయ్య గారికి చెందిన ఆస్థి (దస్తావేజు నెం. 3881-2001, తేది. 26-11-2001) కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్‌రిజిస్ట్రార్ మరియు కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.యస్.నెం. 35/6, పాత డోర్ నెం. 5/80 (2), డోర్ నెం. 8-43 కలిగిన మొత్తం 514 చ॥గ॥ల విస్తీర్ణంలో భవనంతో కూడిన స్థలంలో 257 చ॥గ॥లు లేదా 1/2 అవిభాజ్యపు భాగం. **హద్దులు :** తూర్పు : ఘంటసాల రామస్వామి గారి ఆస్థి, దక్షిణం : పంచాయితీ బజారు, పడమర : లాకురోడ్, ఉత్తరం : అడుసుమిల్లి సీతారామయ్య గారి ఆస్థి. **షెడ్యూలు ఆస్తి -2 : యక్కల వెంకటరమణ సుందరరావు తండ్రి శ్రీ వెంకట సుబ్బయ్య గారికి చెందిన ఆస్థి (దస్తావేజు నెం. 3882-2001, తేది. 26-11-2001)** కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్‌రిజిస్ట్రార్ మరియు కంకిపాడు మండలం, కంకిపాడు గ్రామం మరియు పంచాయితీ, ఆర్.యస్.నెం. 35/6, పాత డోర్ నెం. 5/80 (2), డోర్ నెం. 8-43 కలిగిన మొత్తం 514 చ॥గ॥ల విస్తీర్ణంలో భవనంతో కూడిన స్థలం 257 చ॥గ॥లు లేదా 1/2 అవిభాజ్యపు భాగం. **హద్దులు :** తూర్పు : ఘంటసాల రామస్వామి గారి ఆస్థి, దక్షిణం : పంచాయితీ బజారు, పడమర : లాకురోడ్, ఉత్తరం : అడుసుమిల్లి సీతారామయ్య గారి ఆస్థి.

తేది : 26-10-2022
ప్రదేశం : కంకిపాడు / విజయవాడ

అధీకృత అధికారి
ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(Acting in its capacity as a Trustee of Omkara PS06/2021-22 Trust)

కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కావాలి: నార్ల

శివరామకృష్ణ, కృష్ణమోహన్ వర్ధంతి సభలో వక్తల నివాళి

విశాలాంధ్ర - చల్లపల్లి: కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖలు బలోపేతం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. పార్టీ నాయకులు హనుమానుల శివరామకృష్ణ, మల్లు పెద్ది కృష్ణ మోహన్ 24 వ వర్ధంతి సభ వక్కలగడ్డలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నార్ల మాట్లాడుతూ మారుతున్న రాజకీయ సమీకరణాలకు అనుకూలంగా కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కావాలని ఆకాన్షించారు. కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు నాంది పలికిన దివి తాలూకాలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని హితోపలికారు. ప్రస్తుత రాజకీయాలలో చట్టసభలలో కమ్యూనిస్టుల పాత్ర అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ ధోరణితో పరిపాలన సాగిస్తున్నారని,ఇలాంటి సందర్భాలలో ప్రశ్నించే గొంతుక కావాలని రానున్న రోజుల్లో చట్టసభలకు కమ్యూనిస్టు పార్టీ నాయకులను పంపాల్సిన బాధ్యత ప్రజలపై ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. సమసమాజ స్థాపన కోసం హనుమానుల శివ రామకృష్ణ, మల్లుపెద్ది కృష్ణమోహన్ లు చేసిన త్యాగాలు వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పై ఉందని తెలిపారు. తాము నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు గా కడవరకు జీవనం సాగించిన శివరామకృష్ణ, కృష్ణమోహన్ లు నేటి తరం నాయకులకు ఆదర్శప్రాయంగా నిలుస్తారని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం పార్టీలకతీతంగా పనిచేసి వక్కలగడ్డ అభివృద్ధిలో శివ రామ కృష్ణ, కృష్ణ మోహన్‌ల త్యాగాలు చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతాయన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణంలో రామసుబ్బయ్య, రవణ వరపు వెంకటేశ్వరరావు, హనుమానుల వెంకటేశ్వరరావులతో కలిసి కృషి చేసార న్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు అడ్డాడ ప్రసాద్ బాబు, టీ. తాతయ్య, గ్రామ శాఖ కార్యదర్శి నక్కా శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు మాలెంపాటి కాంచనరావు, హను మానుల సురేంద్రనాథ్ బెనర్జీ, హనుమానుల వెంకటప్పయ్య, రావిబాబు రావు, మల్లుపెద్ది బోసు, అట్లూరి వెంకటేశ్వరరావు, గుత్తికొండ రామారావు, అల్లూరి బాబురావు, మాలెంపాటి కోటేశ్వరరావు, కొల్లూరు శ్రీధర్, లంకా నాగమల్లి, మహిళా సమైక్య నాయకురాళ్ళు కంచర్ల ప్రభు కుమారి, హనుమానుల రాణీ కుమారి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

కూచిపూడిలో పాలుపోస్తున్న భక్తులు

విశాలాంధ్ర - గుడివాడ : నియోజకవర్గ పరిధిలో శనివారం నాగులచవితిని ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలుపోసి మొక్కుబడులు చెల్లించుకు న్నారు. నాగేంద్రస్వామికి పూజలు నిర్వహిస్తే సుఖసంతోషాలతో వర్థిలుతారని భక్తుల విశ్వాసం. నందివాడ మండలం పోల్లుకొండ, గుడివాడ మండలం బిల్లపాడు, రామనపూడి, పర్నాస, గుడ్లవల్లేరు మండలం అంగులూరు, విన్నకోట, వేమవరం, డోకిపర్రు, పట్టణంలోని పెద్దఎరుకపాడు, శివాలయాలు, తదితర ప్రాంతాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పుట్టలో పాలుపోశారు.

కూచిపూడి...

విశాలాంధ్ర, కూచిపూడి: నాగుల చవితి వేడుకలు శనివారం గ్రామాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు అత్యంత ఉత్సాహాలతో పుట్టలలోని కలుగులలో ఆవు పాలు పోసి చిమ్మిరిప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు. కొన్నిచోట్ల కలుగులలో కోడిగుడ్లను సైతం తమ భక్తిని చాటుకున్నారు. మండలంలోని 21 గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు వైభవంగా చేస్తున్నారు.

గుడ్లవల్లేరు మండలం...

విశాలాంధ్ర, గుడ్లవల్లేరు: మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం నాగులచవితి సందర్భంగా మహిళలు నాగేంద్రస్వామి పుట్టలో పాలు కోడిగుడ్లు వేసి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. చవితి ఘడియలు ఉదయం పదిగంటల వరకే ఉండుటతో భక్తులు వేకువజామునుంచే తమ సమీపంలో గల పుట్టలను దర్శించుకున్నారు. మహిళలతో పాటు పిల్లలు కూడా పాల్గొనటం విశేషం, ఈ సందర్భంగా మహిళలు ఆయా పుట్టల వద్ద పసుపు, కుంకుమలు చల్లి స్వామి వారిని ప్రార్థించుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా భక్తులు మతాబులనూ, కాకర వత్తులనూ, టపాసులనూ పేల్చటం కొసమెరుపు.

తెలుగు మూలాలు మరవొద్దు: జంపాల

విశాలాంధ్ర- అవనిగడ్డ: తెలుగు మూలాలు మరిచిపోరాదని, ప్రభుత్వాలు పట్టించుకోని సందర్భంలో మన తెలుగును మనమే రక్షించుకోవాలని తానా మాజీ అధ్యక్షులు, సాహితీవేత్త డాక్టర్ జంపాల చౌదరి పిలుపునిచ్చారు. స్థానిక గాంధీ క్షేత్రంలో శనివారం సాయంత్రం చౌదరి అరుణ దంపతులకు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కార సభ జరిగింది. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ తానా సంస్థ ద్వారా అమెరికాలోని తెలుగు ప్రజలకు సంక్షేమం అందించడం జరుగుతుందని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కారణంగా దేశాల మధ్య దూరం తగ్గిందని, తానా ద్వారా అమెరికాలోని తెలుగు రైతుల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అలాగే తుపాకీ సంస్కృతి అక్కడి ప్రజల ప్రాథమిక హక్కుగా తుపాకీ ధరించడం జరుగుతుందని, వ్యతిరేకిస్తే ప్రాథమిక హక్కులు హరించినట్లు అవుతుందని చౌదరి అన్నారు. అలాగే వైద్య భారం అక్కడ ఎక్కువగా ఉంటుందని, వైద్యం ప్రైవేటీకరణ కావడంతో భారం అవుతుందని అంటూ ఆ విషయంలో కూడా అక్కడి తెలుగు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. అరుణ మాట్లాడుతూ తల్లిదండ్రులతో పాటు తెలుగు భాషను కూడా గౌరవించుకోవాలన్నారు. మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షోపన్యాసం చేస్తూ, తెలుగు కథా సాహిత్యానికి చౌదరి విశేష కృషి చేస్తున్నారని, అమెరికా వెళ్లినా గ్రామీణ సంస్కృతిని మరువలేదని ప్రశంసించారు.మత్తి శ్రీనివాసరావు, మండలి వెంకట్రామ్(రాజా), కొల్లూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
సి/515, కనకియా జిలియన్, ఎల్‌బిఎస్ రోడ్ & సిఎస్‌టి రోడ్ జంక్షన్, బికెసి అనెక్స్, ఈక్వినోక్స్ దగ్గర, కుర్లా (వెస్ట్), ముంబాయి-400070, మొబైల్: +91 8148107201 / బోర్డ్: + 91 022 26544000, ఇ-మెయిల్: karthi.govindasamy@omkaraarc.com

స్వాధీన ప్రకటన అనుబంధం-IV (స్థిరాస్థి కొరకు) రూల్ 8(1)

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత ఋణ సదుపాయంపై పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీతో సహా నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ॥ 30,43,901.54 పై॥ (అక్షరములా [illegible])** ప్లస్ ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత/ సహ ఋణగ్రహీతలు / తనఖాదారులు/హామీదారులు : [illegible]** వారిని కోరుతూ తేది. **09-02-2022** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

తదుపరి, రికార్డులో ఉన్నవి ఏమనగా SARFAESI చట్టం నియమాలు క్రింద ఓంకార PS 30/2021-22 యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పేరున అంతర్లీనమైన సెక్యూరిటీలతో సహా పైన పేర్కొన్న ఋణగ్రహీతలు / ఋణ ఖాతాపై గల పూర్తి బకాయి పడిన డెట్ యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు వడ్డీని ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ (IBL), ఒరిజినల్ క్రెడిటార్ కేటాయించినారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("The SARFAESI Act, 2002") యొక్క సెక్షన్ 3 క్రింద అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ)తో రిజిస్టర్డు అయిన మరియు కంపెనీల చట్టం, 1956 యొక్క నియమాలు క్రింద ఇన్‌కార్పొరేట్ అయిన కంపెనీ, ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్) దీని CIN No U67100TZ2014PTC020363 మరియు రిజిస్టర్డు ఆఫీస్ : 9, ఎమ్.పి.నగర్, మొదటి వీధి, కొంగునగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607 మరియు కార్పొరేట్ ఆఫీస్ : సి/515, కనకియా జిలియన్, ఎల్‌బిఎస్ రోడ్ మరియు సిఎస్‌టి రోడ్ జంక్షన్, బికెసి అనెక్స్, ఈక్వినోక్స్ దగ్గర, కుర్లా వెస్ట్, ముంబాయి-400070 వద్ద కలిగియుండి ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్) వారి పేరున గల డెట్ / ఫైనాన్షియల్ అసెట్స్ యొక్క సదరు అసైన్‌మెంట్‌ను అనుసరించి ఇండస్‌ఇండ్ బ్యాంక్ (IBL) యొక్క shoes లోకి ప్రవేశించింది మరియు సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు పూర్తి బకాయిల రికవరీ కొరకు అధికారం ఇవ్వబడినది.

ఋణగ్రహీత/ సహ ఋణగ్రహీతలు / తనఖాదారులు/హామీదారులు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద తేది. 09-02-2022 నాటి నోటీసు ప్రకారం మొత్తం చెల్లించుటలో విఫలమైనారు. SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ -సెక్షన్ (12) క్రింద నియమించబడిన ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదవవలసిన సదరు (చట్టం) లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారములతో దిగువ వివరించిన సెక్యూర్డ్ అసెట్స్ / స్థిర / చరాస్థులను **26-10-2022న** స్వాధీనం తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు / తనఖాదారులను ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా ఓంకార PS 30/2021-22 యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ : సి/515, కనకియా జిలియన్, ఎల్‌బిఎస్ రోడ్ మరియు సిఎస్‌టి రోడ్ జంక్షన్, బికెసి అనెక్స్, ఈక్వినోక్స్ దగ్గర, కుర్లా వెస్ట్, ముంబాయి-400070 వారికి చెల్లింపు చేయు సంపూర్ణ తేదీ నాటికి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత ఋణ సదుపాయంపై పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీతో సహా నోటీసులో పేర్కొన్న మొత్తం **తేది. 30-09-2022 నాటికి రూ॥ 32,46,325.98 పై॥ (అక్షరములా [illegible])** ప్లస్ ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం నియమాలను అనుసరించి మీకు సంబంధిత సమయంలోగ మీ సెక్యూర్డు ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా ఋణగ్రహీతను కోరడమైనది.

పైన పేర్కొన్న ఖాతాలోని మా కంపెనీకి అసెట్స్ / హైపొథికేటెడ్ / అసైన్డ్ చేసిన / ఛార్జ్ / తాకట్టు పెట్టిన ఆస్తుల యొక్క వివరాలు మరియు స్వాధీనం తీసుకున్న వివరాలు క్రింద పేర్కొన్నబడినవి.

స్థిరాస్థి వివరాలు : విజయవాడ, భవానీపురం, సర్వే నెం. 61, HIG క్వార్టర్స్ (SFS) హౌస్ నెం.157, ఎమ్.ఎస్. నెం.76-1/1, HIG (SFS) హౌస్ నెం.157, [illegible] 206 చదరపు గజాల (ప్లాట్ సైజ్ 52' X 36') 470 [illegible] హద్దులు : తూర్పు : HIG (SFS) హౌస్ నెం.156, దక్షిణం : HIG (SFS) హౌస్ నెం.155, ఉత్తరం : HIG (SFS) హౌస్ నెం.138, పడమర : 60'00" వెడల్పు రోడ్డు.

తేది : 26-10-2022
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి
ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(Acting in its capacity as a Trustee of Omkara PS 30/2021-22 Trust)

ఆర్టీసీ డీఎంకు ప్రశంసా పత్రం

విశాలాంధ్ర- అవనిగడ్డ: స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ కె హనుమంతరావుకి ఉత్తమ డిపో మేనేజర్ గా ఎండీ ద్వారకా తిరుమలరావు ప్రశంసా పత్రం పంపించారు. వినుకొండ డిపో నుంచి అవనిగడ్డ బదిలీపై వచ్చిన హనుమంతరావు వినుకొండ డిపోని అభివృద్ధి బాటలో పయనించినందుకు ఈ ప్రశంసా ప అందజేశారు. మచిలీపట్నంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మచిలీపట్నం డీపీటీవో గద్దె నాగేశ్వరరావు చేతులు మీదుగా డిపో మేనేజర్ హనుమంతరావు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా హనుమంతరావుని పలువురు అభినందించారు.

ఎడ్లంకలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

విశాలాంధ్ర- అవనిగడ్డ: గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎడ్లంకలో పర్యటించిన ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు దృష్టికి ట్రాన్స్ ఫార్మర్ సమస్య సమస్యను తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు శనివారం ఎమ్మెల్యే సింహాద్రి ఆదేశానుసారం పాత ఎడ్లంకలో ట్రాన్స్ ఫార్మర్ని ఏర్పాటు చేశారు. ఇక్కడున్న ట్రాన్స్ ఫార్మర్ పిడుగుపాటుకు గురవడంతో దెబ్బతింది. అప్పటి నుంచి గ్రామస్థులు లోఓల్టేజ్ సమస్యతో పాటు విద్యుత్ కోసం పలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలె గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఈ సమస్యను స్థానికులు ఎమ్మెల్యే సింహాద్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో పాత ఎడ్లంకలో ట్రాన్స్ ఫార్మర్ దెబ్బతిన్న ప్రాంతంలో నూతన ట్రాన్స్ ఫార్మర్ని ఏర్పాటు చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చెప్పిన వెంటనే ట్రాన్స్ఫార్మర్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకి గ్రామస్థులు కృతజ్ఞత తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర- అవనిగడ్డ: పీపుల్ యాక్షన్ ఫర్ రూరల్ ఎవేర్నెస్ (పిఏఆర్ఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు పోస్టర్ని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శనివారం ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ పట్టణాలకు ధీటుగా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యంతో పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు. పిఏఆర్ఏ జిల్లా కన్వీనర్ తూము మధుసూధనరావు, సభ్యులు చప్పిడి విజయకుమార్ పాల్గొన్నారు.

In the court of the VI th senior civil judge at Vijayawada
O.S No: 579/2017
Between:-
Perumalla MallikharjunaRao ......plaintiff
And
Peteti PrakasaRao (died) & others .... defendants
To,
3rd Defendant :-
Peteti Kalavathi @ Lalitha,
W/o Anand Kumar , Hindu .
R/o Uppuluru Village, Kankipadu Mandal, Krishna district.

పై నెంబరు దావా నందు 3వ ప్రతివాది దావా సమన్లు అందజేయు నిమిత్తం ది.15-11-2022న వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని. వారి న్యాయవాది గారి ద్వారా గాని. హాజరై అభ్యంతరము ఏమైన ఉన్నయెడల తెలియజేయ గలరు లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది : 15/11/2022
ఇట్లు
జి. శ్రీనివాసరావు, పి. రాజేష్ వర్మ
అడ్వకేట్స్
విజయవాడ. ఫోన్ : 9848476147

సచివాలయంలో మొబైల్ ఆధార్ క్యాంప్

విశాలాంధ్ర- గూడూరు: ఎంపీడీవో డి. సుబ్బారావు పర్యవేక్షణలో కప్పలదొడ్డి గ్రామంలో శనివారం మొబైల్ ఆధార్ సేవలు అందించారు. బయోమెట్రిక్‌లో తప్పులు సరిదిద్దటం, అడ్రస్ తదితర వివరాల్లో మార్పులకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా(య్యుఐడీఏఐ) నిర్ధారించిన సర్వేసు ఛార్జీలు ఉంటాయని డిజిటల్ అసిస్టెంట్ టి. రాజేష్ తెలిపారు. మొబైల్ ఆధార్ సేవలు నిర్వహణకు ఆధార్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సేవా లక్ష్యాలను నిర్ధేశించుకోవాలి

విశాలాంధ్ర-గన్నవరం: స్థానిక ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాలలో శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ- గన్నవరం సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో యూత్ రెడ్ క్రాస్ ను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్స్ ప్రాజెక్ట్ రాష్ట్ర సమన్వయకర్త శ్రీ బి వి ఎస్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనే సత్తా ఒక్క యువ శక్తికి మాత్రమే ఉందని అన్నారు. సేవా లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. డాక్టర్ పి వి ఎస్ కిషోర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మండలంతో పాటు కృష్ణాజిల్లాలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సబ్ బ్రాంచ్ ఛైర్మన్ చిన్ని మాధవి మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. సబ్ బ్రాంచ్ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ మద్దుకూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ, రోగులకు రక్తదానం చేయడమే కాకుండా మండలంలోని అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించామని తెలిపారు. కె.రాజకిషోర్, రాధిక అశోక్, గన్నె వెంకటరావు, ఎన్ సి వి రాయుడు, కొత్తంగి శ్రీనివాసరావు, వి వి కృష్ణమోహన్, సాయి అరుణ్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయాన్ని వేర్వేరుగా కొనసాగించాలి

విశాలాంధ్ర, కూచిపూడి: ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విభజన జరిగితేనే అభివృద్ధి సాధిస్తుందనే అభిప్రాయాన్ని ఆ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్ రావు పేర్కొన్నారని శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి వెల్లడించారు. రాజమహేంద్రవరంలో గల సాహిత్య పీఠంలో శనివారం జరిగిన సమావేశంకు కాంచీపురం చంద్రశేఖరేంద్ర స్వామి విశ్వవిద్యాలయం కులపతి, తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వపు ఉపకులపతి ఆచార్య ఎస్ జయరామిరెడ్డితో విచ్చేశారని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో సేవలందిస్తున్న ఈ విశ్వవిద్యాలయం వేర్వేరుగా ఆయా రాష్ట్రాల పరిధిలో కొనసాగితేనే భవిష్యత్తులోఆర్థిక పరంగా, విద్యాపరంగా ఉన్నతంగా ఎదుగుతాయని తెలిపారన్నారు. ఏపీలోని కూచిపూడి, రాజమహేంద్రవరం, శ్రీశైలం, తెలంగాణలోని హైదరాబాద్, వరంగల్ లలో గల పీఠాలలో త్వరలో కొత్త కోర్సులు ఏర్పాటుకు పరిశీలించనున్నట్లు చెప్పారన్నారు. హైదరాబాదు పి.ఎస్. తెలుగు విశ్వవిద్యాలయం బాచుపల్లి లో ఏర్పాటు చేసిన సొంత భవనాలలోకి తరలి వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విభాగ ఓ ఎస్ డి ఆచార్య వి. నిరీక్షణ బాబు, కళా పీఠం పర్యవేక్షకులు సారథి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ ఎస్ వెంకటేశ్వరరావు, టీచింగ్ అసిస్టెంట్ పసుమర్తి హరనాథ శాస్త్రి, శ్రీ బాలా త్రిపుర సుందరి గ్రంథాలయం అధికారి వై.వి.ఫణి కుమార్, ఓచర్సిబ్బంది వీరబాబు, ప్రసాదుపాల్గొన్నారు.

'మెటా డయామైడ్' శక్తిమంతమైన కీటక నాశిని

విశాలాంధ్ర- వత్సవాయి: మండల కేంద్రమైన వత్సవాయిలో శనివారం రైతు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సీనియర్ ఏరియా ఫీల్డ్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి , ఆర్డీజిఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అలెక్టో అనేది ఎంసీఏజీ జపాన్లతో కలిసి ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అభివృద్ధి చేసిన వినూత్న మెటా డయామైడ్ శక్తివంతమైన కీటక నాశిని అన్నారు. కీటకాలు నియంత్రించడంలో అత్యంత ప్రతిభ కనబరుస్తుందని అదేవిధంగా మిరి, పత్తి వరి రైతులు వినూత్నమైన పద్ధతి ద్వారా రూపొందించిన ఈ నూతన పురుగుమందులను ఉపయోగించినట్లయితే అతి తక్కువ ఖర్చుతో అత్యధిక లాభాలు రైతు సొంతమని రీమాన్ దమ్ము సీస్ మేట్ స్కై స్టార్ మొదలగు వినూత్నమైనటువంటి మందుల ద్వారా సస్యరక్షణ రైతు సొంతమని పేర్కొన్నారు. ప్రముఖ రైతు కర్నాటి అప్పారావు మాట్లాడుతూ తన 16 ఎకరాల పొలంలో అలెక్టో మందును పిచికారి చేశానని పురుగుల నివారించడంలో పూర్తిస్థాయిలో ఫలితం చూపిస్తుందని అన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

లోన్ యాప్‌పై అవగాహన

విశాలాంధ్ర-పెడన : పెడన మండలం చెన్నూరు గ్రామములో శనివారం పెడన ఎస్సై వి. రవిచంద్ర కుమార్ విలేజ్ విజిట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ చెన్నూరు గ్రామ రామాలయం దగ్గర, కొత్త పేట వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి బ్యాంక్ ఫ్రాడ్స్, ఓటిపి ఫ్రాడ్స్ మరియు లోన్ అప్స్ గురించి ఆధార్ బ్యాంక్ ఎకౌంట్ నెంబర్లు చెప్పమని ఎవరన్నా అడిగితే చెప్పవద్దని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా గ్రామములో చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే చట్టపరమయిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పండిట్లకు ప్రమోషన్లు కల్పించాలి

డీఈవోకు ఎస్టీయూ వినతి

విశాలాంధ్ర - కంకిపాడు : కంకిపాడు, పెనమలూరు మండ లాల ప్రభుత్వ ఉపాధ్యాయులకు టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ (టిఎఆర్ఎల్- సరైన స్థాయిల వద్ద బోధన) శిక్షణ రెండో విడత కార్యక్రమం శనివారం మండలంలోని పునాదిపాడు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నిర్వహిస్తున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి తాహేరా సుల్తానా శిక్షణను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయుల శిక్షణ సందర్శించేందుకు వచ్చిన డీఈవో తాహేరా సుల్తానాకు ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాస్ కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఇతర జిల్లాల్లో వలె కృష్ణాజిల్లాలో కూడా తెలుగు, హిందీ పండిట్ల సీనియార్టీ లిస్టులు తయారు చేసి ప్రమోషన్లు కల్పించాలని, జిల్లాలోని ఉపాధ్యాయుల వివిధ క్యాడర్ల కట్ ఆఫ్ ర్యాంకులను, క్యాడర్స్ స్ట్రెంత్ ప్రకటించాలని డీఈవోను మండవ శ్రీనివాస్ కోరారు.

పెడన టీడీపీ టికెట్... పుకార్లు నమ్మకండి

విశాలాంధ్ర-గూడూరు: 2019 ఎన్నికల్లో పెడన నియోజకవర్గంలో టిడిపి ఓటమికి కృషి చేసిన వ్యక్తి నేడు టిడిపి అభ్యర్థి తానే అంటూ నియోజకవర్గంలో తిరుగుతున్నాడని అటువంటి వ్యక్తిని నమ్మవద్దని గూడూరు మండల టిడిపి అధ్యక్షులు పోతన స్వామి నాయుడు పార్టీ శ్రేణులను కోరారు. 2024 ఎన్నికలలో పెడన నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ ఇందులో ఎటువంటి అనుమానాలు, సందేహాలు లేవు అని అన్నారు.

ఘనంగా నాగుల చవితి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: మండలంలో నాగుల చవితి పర్వదినాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పుట్టలో పాలుపోసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. శివాలయాలలో వేకువజామునే నాగ దేవత కు ,శివునికి అభిషేకం పూజలు చేశారు. పెనుగంచిప్రోలు లోని స్వయం భూ శంబు లింగేశ్వరశివాలయం లో విశ్వబ్రాహ్మణ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కల్లూ రి శ్రీ వాణి. నాగమయ్య పొట్టలో పాలు పోసి నాగ దేవతకు, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విస్సన్నపేట...

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లోని పుట్టల వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు. విస్సన్నపేటలోని సుబ్రహ్మణ్యేశ్వం స్వామి దేవాలయం, పంచాయతీ కార్యాలయం వద్ద రామాలయం, వీరబ్ర హ్మేంద్రస్వామి దేవాలయాల వద్ద ఉన్న పుట్టల్లో భక్తులు పెద్దఎత్తున పాలు పోసి, పూజలు చేశారు.

క్యాంపస్ ప్లేసిమెంట్లలో
కేఎల్‌యూ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ (ఎడ్యుకేషన్) : క్యాంపస్ ప్లేసెమెంట్స్ లో కె ఎల్ యూనివర్సిటీ విద్యార్థులు రికార్డులు సృష్టిస్తున్నారు. ఇటీవల వరుసగా జరుగుతున్న క్యాంపస్ నియామకాలలో కె ఎల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి అత్యధిక ప్యాకేజీలతో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ప్లేసెమెంట్స్ సాధిస్తున్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదువుతున్న రావూరి పూజిత ఆడోబ్ కంపెనీలో రూ.60 లక్షల ప్యాకేజీతో ప్లేసిమెంట్ పొందినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సారధివర్మ తెలిపారు. నగరంలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్యాంపస్ ప్లేసెమెంట్స్ లో విద్యార్థులు సాధిస్తున్న విజయాలను వివరించారు. ప్లేసెమెంట్స్ విషయంలో విద్యార్థులు, వారి తల్లి తండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా శిక్షణలో పాల్గొంటూ అనేక విషయాలను నేర్చుకుంటున్నారని చెప్పారు. మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలపై విద్యార్థులకు ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వీటి ఫలితంగానే అద్భుతమైన ప్లేసెమెంట్స్ విద్యార్థులు పొందగలుగుతున్నారని సారధి వర్మ స్పష్టం చేశారు. విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్ లకు చెందిన 30 మందికి పైగా విద్యార్థులు 45 లక్షల రూపాయల ప్యాకేజీను పొందారని, ఈ ఏడాది 50 లక్షల ప్యాకేజీని లక్ష్యంగా పెట్టుకున్నామని అంతకు మించి తమ విద్యార్థి 60 లక్షల రూపాయల ప్యాకేజీని పొందటం గర్వకారణమని అన్నారు. జపాన్ దేశంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా 10 మంది ఎంపికయ్యారని తమ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ప్లేసెమెంట్ పొందటం గొప్ప విజయమని అన్నారు. జపాన్ దేశానికి ఎంపికైన విద్యార్థులకు జపనీస్ భాషపై వారే శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది 280 మందికి పైగా విద్యార్థులు 10 లక్షల రూపాయల కన్నా ఎక్కువ ప్యాకేజీలతో ప్లేసెమెంట్స్ పొందారని చెప్పారు. విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులను చేయటమే తమ విద్యా సంస్థ లక్ష్యమని సారధివర్మ చెప్పారు. యూనివర్సిటీ క్యాంపస్ ప్లేసెమెంట్స్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ బి వి ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో తమ విద్యార్థులు అంతర్జాతీయ కంపెనీలలో సైతం ప్లేసెమెంట్స్ పొందుతున్నారని జర్మనీ, అమెరికా, జపాన్, కెనడా వంటి దేశాల్లో 40 మందికి పైగా ప్లేసెమెంట్ పొందారని చెప్పారు. యూనివర్సిటీ అంతర్జాతీయ సంబంధాల డైరెక్టర్ డాక్టర్ శరవణ బాబు, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్లాక్ చైన్ టెక్నాలజీపై అవగాహన

విశాలాంధ్ర- కంచికచర్ల: స్థానిక మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యం లో శనివారం బ్లాక్ చైన్ టెక్నాలజీ పై సెమినార్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కడివెండి శ్రీనివాస్ తెలిపారు. కె.ఎల్.డీమ్డ్ టు బి యూనివర్సిటీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రాఘవేంద్ర సాయి కార్యక్రమానికి వక్త గా వ్యవహరించి, విద్యార్థులకు బ్లాక్ చైన్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బ్యాంకింగ్, ఫైనాన్స్ తదితర రంగాలలో లావాదేవీలను హ్యాకింగ్ నుంచి కాపాడుటకు బ్లాక్ చైన్ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. విద్యార్థులు ఇటువంటి సాంకేతికతను నేర్చుకుంటే భవిష్యత్తులో ఎన్నో ఉపాధి అవకాశాలు పొందవచ్చని డాక్టర్ రాఘవేంద్ర సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సి.ఇ. ఓ డి. పాండురంగారావు, మేనేజ్ మెంట్ మెంబర్ ఎం. సుహాస్, డైరెక్టర్ ఆఫ్ అకాడెమిక్స్ డాక్టర్ టి. వంశీ కిరణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డి.ప్రసాద్, ప్రొఫెసర్ డాక్టర్ సాయి చైతన్య కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యలు శోచనీయం

విశాలాంధ్ర- కంచికచర్ల: జాతిపిత మహాత్మా గాంధీ పై అవాకులు చవాకులు పేలుతున్న వైఎస్ఆర్ సి పి నేత విక్టర్ ప్రసాద్ తక్షణం తన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని కంచికచర్ల వాసవి యువసేన, ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గాంధీజీ ప్రవచించిన శాంతి సత్యం అహింస మార్గాలను ప్రపంచం మొత్తం గుర్తించి, అనుసరిస్తుంటే, విక్టర్ ప్రసాద్ బాపూజీని దుర్మార్గుడు నీచుడు గా అభివర్ణించడం అతని నీచ సంస్కారానికి నిదర్శనమని వాసవి యువసేన ఆర్యవైశ్య నాయకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గాంధీజీ చూపిన బాటలోనే మనందరం పయనించాలని, ఆయన స్ఫూర్తితోనే భరతమాత కీర్తి పతాకాలు సమున్నత స్థానంలో ఎగురవేయాలన్నారు. బాపూజీ మన దేశానికి స్వతంత్రం సాధించి పెట్టకపోతే నేటికీ మనం పరాయి పాలనలో జీవించాల్సి ఉండేదన్నారు. విక్టర్ ప్రసాద్ అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమని అన్నారు. భారత జాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. జూలూరు విశ్వనాథం, వేములపల్లి వెంకటరత్నం, దొడ్డా జయ నరసింహారావు, కొప్పు నాగరాజు, కొప్పు ప్రసాద్, గుండా దుర్గారావు, దొడ్డా నాగరాజు, పమిడిమర్రి పవన్, చందులూరి శ్రీకాంత్, గుండా నాగేశ్వరావు, అత్తలూరి యాదగిరి నరసింహారావు, గుండా వెంకటేశ్వరరావు, గుండా రాము విక్టర్ ప్రసాద్ వ్యాఖ్యలను ఖండించారు.

సబ్ జూనియర్స్‌లో నెల్లూరు జట్టు ముందంజ

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : రాష్ట్రస్థాయి పోటీలలో భాగంగా సబ్ జూనియర్స్ బాలుర విభాగంలో నెల్లూరు జట్టు ముందంజలో ఉంది. ఆ జట్టు తొలి మ్యాచ్లో విశాఖపట్నంపై 11-3 గోల్స్ తేడాతో, విజయనగరం పై 8-1 గోల్స్ తేడాతో గెలుపొందింది. అలాగే కర్నూలు జట్టు గుంటూరుపై 4-0 గోల్స్ తో, కృష్ణా జట్టు ప్రకాశంపై 11-4 గోల్స్ తేడాతో విజయం సాధించాయి. బాలికల విభాగంలో శ్రీకాకుళం జట్టు తూర్పు గోదావరిపై 10-2 గోల్స్ , కడప జట్టు 12-2 గోల్స్ తో ప్రకాశం పైనా, విశాఖజట్టు 12-2 గోల్స్ తో గెలుపొందాయి. సీనియర్స్ పురుషుల విభాగంలో తూర్పు గోదావరి 15-1 గోల్స్ తేడాతో విజయనగరం, కడప 14-3తో చిత్తూరుపై, కర్నూలు 3-2తో గుంటూరుపై విశాఖ జట్టు 13-1 గోల్స్ తో అనంతపురంపై, పశ్చిమ గోదావరి జట్టు 17-1 గోల్స్ తేడాతో విజయనగరంపై, నెల్లూరు జట్టు 13-4 తేడాతో చిత్తూరుపై, ప్రకాశం జట్టు 11-2 గోల్స్ తేడాతో గుంటూ రుపై విజయం సాధించాయి. మహిళల విభాగంలో విజయనగరం జట్టు 17-1 గోల్స్ తేడాతో కర్నూలుపైనా, కడప జట్టు 6-2 గోల్స్ తేడాతో ప్రకాశం పై గెలుపొందాయి.

విజయవాడలో 144 సెక్షన్

విశాలాంధ్ర -విజయవాడ క్రైమ్ : విజయవాడ నగర పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా ఉత్తర్వులు జారీ చేశారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందుస్తు చర్యల్లో భాగంగా నవంబర్ 2 నుండి డిసెంబర్ 21 వరకు అమలు ఉంటుందని పేర్కొన్నారు.

టిడ్కో గృహాలు అందజేయండి

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేదల కోసం టిడ్కో గృహాలను నిర్మించినా నేటికీ ఏ ఒక్క లబ్ధిదారునికి అందించలేదని సీపీఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ, లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి రుణం పేరుతో సుమారు రూ.3,48,267 మంజూరు చేయించి వారితో సంతకాలు పెట్టించుకొని, మొదటి దఫాగా జమచేసిన రూ.1,50,000 ప్రభుత్వం లాక్కుందని ఆరోపించారు. జగ్గయ్యపేట ప్రాంతంలో 3300 పైబడి ప్రభుత్వం టిడ్కో ఇండ్లను నిర్మాణం చేయటం జరిగిందనీ, మొదటి విడత లో 1680 మంది లబ్ధిదారులు మున్సిపాలిటీ పేరుతో డబ్బులను సైతం గతంలో చెల్లించటం జరిగిందని తెలియజేశారు. కానీ పేదలను ఉద్ధరిస్తామని చెప్పుతున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దినసరి కూలి పని చేసుకుంటూ బతుకులు వెళ్ళ దీసుకుంటున్న వారికి టిడ్కో ఇండ్ల పేరుతో లబ్ధిదారులను బ్యాంకుల నుండి రుణాలను వారి ఖాతాల్లోకి మంజూరు చేయించి పేదలను నిలువు దోపిడి చేస్తున్నారు. దీనితో పేదలు తీర్చ లేని అప్పుల ఊబిలోకి కూరుకుపోయేలా ప్రభుత్వం చేయడం దారుణమన్నారు. ఇటువంటి పని చేయడం సరికాదని, పేదల కోసం ఇచ్చే టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు ఉచితంగా ప్రభుత్వం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇప్పటికే బ్యాంకు రుణాలను టిడ్కో ఇండ్ల కోసం తీసుకున్న లబ్ధిదారులు సోమవారం యంఆర్ఓ కార్యాలయంలో జరిగే స్పందన లో బ్యాంకు రుణ విముక్తికి ,కేటాయించిన ఇండ్లను వెంటనే ఇవ్వాలని కోరుతూ అర్జీలను సమర్పించేందుకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసరావు తెలియజేశారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మాశెట్టి రమేష్, పోతుపాక వెంకటేశ్వర్లు, షేక్ అసద్దుల్లా,మెటికల శ్రీనివాసరావు, బోగ్యం నాగులు పాల్గొన్నారు.

ఆవేశం అణచుకుంటే సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర-విజయవాడ: ప్రతి మనిషికి బాధలు, కోపాలు, సంతోషాలు, ఆవేశాలు ఉంటాయని ఆవేశంలో తప్పులు చేస్తుంటామని అలాంటి సమయంలో ఆవేశాన్ని నియంత్రించుకోగల్గితే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నవజీవన్ బాలభవన్ ప్రోగ్రామ్ మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు అన్నారు. నవజీవన్ బాల భవన్ వారి ఆధ్వర్యంలో విజయవాడ హనుమాన్‌పేటలోని జిల్లా జైలులో ఖైదీలకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలుప్రాణానికి ముప్పే అని, తెలిసో తెలియకో మత్తు పదార్థాల జోలికెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దు అని చెప్పారు. మాదకద్ర వ్యాలు అన్ని మన శరీరం పై ప్రభావం చూపుతాయని కొన్ని ప్రమాదకరమైన మత్తు పదార్థాల వలన గుండెపోటు బ్రెయిన్‌స్ట్రోక్ ఊపిరితిత్తులపై ప్రభావం, శ్వాస కోశ సంభందించిన సమస్యలు ఏర్పడతాయన్నారు.

ఈ మాదక ద్రవ్యాలు అనేవి ప్రధానంగా మానవ కేంద్ర నాడీ వ్యవస్థను పూర్తిగా దెబ్బతీస్తాయి అని దీంతో శరీరంలోని అన్ని ప్రధాన అవయవాలు దెబ్బతిని మృతిచెందే ప్రమాదం ఉందన్నారు. అని మత్తు పదార్థాలు అనేవి ఎటువంటి పతనావస్థకి చేరుస్తాయో ముందుగానే అవగాహనతో తెలుసుకొని సక్రమమైన మార్గంలో జీవించాలని చెప్పారు. అనంతరం నవజీవన్ బాల భవన్ క్లినికల్ సైకాలజిస్టు డాక్టర్ షీలా నికోలస్ అక్కడ ఉన్న వారిని 5 గ్రూప్ లు గా విభజించి గ్రూప్ వర్క్ ఇవ్వడం జరిగింది. ఈ మత్తు పదార్థాల వ్యసనం నుండి బైటకు తీసుకురావడానికి డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణస్థితికి.. తీసుకురావచ్చు అని తెలిపారు. 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడు మండలం పొలసనాపల్లి గ్రామంలో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని, మానసిక సమస్యల తో ఉన్నవారికీ యువతకు విజయవాడ పెజ్జోనిపేట లో ఏర్పాటు చేసిన "నీతోడు మానసిక వికాస కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చు అని సూచించారు. అనంతరం జిల్లా జైలు సూపరెండెంట్ హంసా పాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన ఖైదీలకు ఎంతో ఉపయోగ పడుతుందని, ఈ మత్తు పదార్థాలకు బానిసలై లక్షలు లక్షలు ఖర్చుపెట్టి నా బయట పడలేకపోతున్నారని తెలిపారు. రిసోర్స్ మొబిలైజర్ యం మస్తాన్ సైకాలజిస్ట్ జి అనూష, జోనల్ కోఆర్డినేటర్స్ జె ఆంజనేయులు, డి శ్రీవల్లి, ఎఫ్ మమతా, కె ప్రియాంక, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతోనే ప్రత్యేక గుర్తింపు

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : క్రీడలలో రాణిస్తే తప్పకుండా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, అందుకు అంతర్జాతీయ క్రీడాకారులు కిడంబి శ్రీకాంత్, పీ వీ సింధు, కోనేరు హంపి ఒక ఉదాహరణ అని వికాస్ విద్యాసంస్థల కార్యదర్శి కరెస్పాండెంట్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి చెప్పారు. క్రీడాకారులు టెక్నిక్స్ ను ఉపయోగిస్తే ఏ దశలోనైనా గెలుపు సులువేనని, ఇందుకోసం కఠోర సాధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కృష్ణాజిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో రెండు రోజులపాటు జరిగే అంతర్ జిల్లాల బాల బాలికల సబ్ జూనియర్స్, సీనియర్స్ (స్త్రీ, పురుషులు) టోర్నమెంట్ విజయవాడ రూరల్ మండలం నున్నలో వికాస్ బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బీపీఈడీ) కాలేజీలో శనివారం ప్రారంభమైంది. వికాస్ విద్యాసంస్థల కార్యదర్శి నరెడ్ల సత్యనారాయణరెడ్డి పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 12 ఉమ్మడి జిల్లాల నుంచి 48 జట్లు హాజరయ్యాయి. లీగ్ కమ్ నాకౌట్ విధానంలో ఫ్లడ్ లైట్ల వెలుగులో పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ. కరోనా తర్వాత తల్లిదండ్రులు కూడా క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, పాఠశాలస్థాయి నుంచే తమ పిల్లలకు ఏదోక క్రీడాంశంలో శిక్షణ ఇప్పిస్తున్నారన్నారు. క్రీడలు ఆడటం వల్ల ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండటంతోపాటు వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. దీంతో జిల్లాస్థాయి పోటీలకు కూడా పోటీ ఎక్కువగా ఉంటోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తాము ఆడే ఆటలలో ప్రతిభ కనబరచాలని. అదే సమయంలో టెక్నిక్ గేమ్ ఆడటం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రపంచంలో నెట్ బాల్, ఇతర క్రీడలకు ఎంతో తేడా ఉందన్నారు. ప్రత్యేకంగా దృష్టి పెట్టి ప్రాక్టీస్ చేస్తే తప్ప నెట్ బాల్ పై పట్టురాదని, అలాగే పాయింట్లు సాధించలేరన్నారు. ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బూదోటి శివరామ్ మాట్లాడుతూ, ఒకేసారి సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో రాష్ట్రస్థాయి. పోటీలకు ఆతిధ్యం ఇస్తున్న కృష్ణాజిల్లా నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. పోటీలకు వికాస్ విద్యాసంస్థల నుంచి చక్కని సహకారం అందుతోందన్నారు. రెండు రోజులపాటు క్రీడాకారులు తమలోని ప్రతిభను వెలికి తీసి, రాష్ట్ర జట్టుకు ఎంపికకావాలని కోరారు. వికాస్ బీపీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ రాజు (వెస్లీ) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, నెట్ బాల్ కృష్ణాజిల్లా కార్యదర్శి బీ హిమబిందు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బీ వెంకట్, బీపీఈడీ కాలేజీ అధ్యాపకులు రఘురామ్, దే రత్నాబాబు, నాగరాజు, బాలాజీ పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్... 5కే రన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైతే ప్రతి క్షణం విలువైనదే... స్ట్రోక్‌కు గురైన వారి ప్రాణాలను కాపాడటంలోనూ, సదరు వ్యక్తికి పక్షవాతం వచ్చి అంగవైకల్యం బారినపడకుండా ఉండేందుకు సత్వర చికిత్స అందించాల్సి వుంటుంది. ఈ విషయంపై ప్రజలందరికీ అవగాహన కల్పించే లక్ష్యంతో, వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా 5కె రన్ నిర్వహించారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో, ఎంజీ రోడ్డు ఈట్ స్ట్రీట్ వద్ద శనివారం జరిగిన ఈ 5కె రన్ కార్యక్రమాన్ని వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జి దేవినేని అవినాష్ తో కలసి మల్లాది విష్ణు ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ క్రమబద్ధమైన జీవన విధానాన్ని అవలంభించడం ద్వారా వ్యాధుల బారినపడకుండా అడ్డుకట్ట వేయొచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని, మానసిక ఒత్తిడులకు గురికాకుండా ఆహ్లాదకరంగా జీవించాలని మల్లాది విష్ణు సూచించారు. అనంతరం దేవినేని అవినాష్ మాట్లాడుతూ స్ట్రోక్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అను హాస్పిటల్స్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. స్ట్రోక్ వచ్చిన వెంటనే సాధ్యమైనంత త్వరగా చికిత్స అందించాల్సిన ఆవశ్యకతను తెలియజేసేందుకు ఈ 5కే రన్ ఉపయుక్తంగా ఉంటుందని అవినాష్ తెలిపారు. అను హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు అందుబాటులో ఉన్న అను న్యూరో అండ్ కార్డియాక్ ఇనిస్టిట్యూట్ ద్వారా బ్రెయిన్ స్ట్రోక్ పేషేంట్లకు అత్యుత్తమ చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. 5కె రన్ కార్యక్రమం ద్వారా స్ట్రోక్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, స్ట్రోక్ కు గురైనప్పుడు ప్రతి క్షణం విలువైనదే అనే విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లగలిగామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. శ్రీదేవి, డాక్టర్ దుర్గా నాగరాజు, డాక్టర్ విశ్వేశ్వరరావు, డాక్టర్ కె.వి. రవికుమార్, డాక్టర్ సౌమ్య, డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ రూరల్ ప్రతినిధి రావి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

1న సూత్రా ఫ్యాషన్ వస్త్రాల ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : స్థానిక శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో నవంబర్ 1, 2 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటలు వరకు గొప్ప ప్రదర్శన, అమ్మకాలను సూత్రా ఫ్యాషన్ వస్త్రాల సందడి ప్రారంభం కానుంది. ఈసారి వివిధ రంగాలకు చెందిన ప్రముఖ డిజైనర్స్ తాము రూపొందించిన ప్రత్యేక దుస్తుల, అలంకరణల వినూత్నమైన ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. డిజైనర్స్ అందరు ఫ్యాషన్, లైఫ్ స్టయిల్ రంగాలలో మంచి అభిరుచి మరియు విశేష అనుభవ కలవారని తెలిపారు.

రమేష్ హాస్పిటల్స్ 'వాకథాన్'

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : ప్రతీ సంవత్సరం అక్టోబర్ 29వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు పక్షవాతంపై అవగాహన కలిగించటానికి "వరల్డ్ స్ట్రోక్ డే"ను జరపాలని వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ పిలుపునిచ్చింది.పక్షవాతం రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వస్తే వచ్చిన వెంటనే గోల్డెన్ అవర్‌లో వైద్యచికిత్సా విధానాలపై ప్రజలకు అవగాహన కలిగించటానికి రమేష్ హాస్పిటల్స్ ఎం.జి.రోడ్ బ్రాంచ్ నుంచి మెయిన్ యూనిట్ వరకు 'వాకథాన్' కార్యక్రమం నిర్వహించారు. హాస్పిటల్స్ సిబ్బంది 400 మంది పాల్గొన్నారు. న్యూరాలజిస్టులు డాక్టర్ శానంపూడి బాలకృష్ణ, డాక్టర్ లక్ష్మీ అనూష, హాస్పిటల్స్ చైర్మన్ ఎం.ఎస్.రామమోహనరావు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఎం.సి.దాస్, రమేష్ హాస్పిటల్స్ మెడికల్ డైరక్టర్ పావులూరి శ్రీనివాస్ తోపాటు వైద్య, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

'ఊర్వశి ఓ రాక్షసి' చిత్ర యూనిట్ సందడే సందడి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : ఊర్వశివో రాక్షసివో చిత్రం యువతను ఎంతగానో ఆకట్టుకుంటుందని హీరో అల్లు శిరీష్ తెలిపారు. ఒక వినూత్నమైన ప్రేమ కథతో చిత్రాన్ని దర్శకుడు చాలా చక్కగా తీసాడని ఆయన పేర్కొన్నారు. అల్లు శిరీష్ హీరోగా అను ఇమ్మానియేల్ జంటగా నటించిన ఊర్వశివో రాక్షసివో చిత్రం నవంబర్ 4న రిలీజ్ కానున్న నేపథ్యంలో చిత్ర ప్రమోషన్ సందర్భంగా శనివారం భారతినగర్‌లోని ఒక హోటల్ లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హీరో అల్లు శిరీష్ మాట్లాడుతూ తమిళ్ లో సూపర్ హిట్ సాధించిన ప్యార్ ప్రేమ కాదల్ చిత్రాన్ని తెలుగులో ఊర్వశి ఓ రాక్షసి లో పేరుతో రీమేక్ చేసినట్లు చెప్పారు. ఈ చిత్రంలో ప్రేమ కథ సన్నివేశాలు యువత హృదయాలను ఆకట్టుకునే విధంగా ఉంటాయని తెలిపారు. అను ఇమ్మానియేల్ చాలా చక్కగా నటించిందని ఇద్దరి మధ్య వచ్చే రొమాంటిక్ సన్నివేశాలు కుర్రకారుకు విపరీతంగా నచ్చుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నవంబర్ 4న ఈ సినిమాను చేస్తున్నామని చెప్పారు. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే ట్రైలర్ టీజర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని ఆయన కోరారు.

3నుంచి అండర్-19 ఉమ్మడి కృష్ణా జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : నవంబర్ 3 నుంచి స్థానిక శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్-19 బాలబాలికల జట్లను ఎంపిక చేయనున్నట్లు సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.రవికాంత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తేదీ ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, 4వ తేదీన బాల్‌బ్యాడ్మింటన్, బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ విభాగాలలో సెలక్షన్స్ నిర్వహిస్తామని తెలిపారు. 1-1-2004 తర్వాత పుట్టినవారు మాత్రమే అర్హులన్నారు. క్రీడాకారులు 10వ తరగతి ఒరిజినల్ మార్క్‌లిస్ట్, స్టడీసర్టిఫికెట్, ఆధార్‌కార్డులతో సెలక్షన్స్‌కు హాజరవ్వాలన్నారు.

సర్టిఫికెట్స్ పోయినవి

బూతం రవి తండ్రి వెంకటి అనే నేను ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం జగ్గయ్యపేట పట్టణం లోని వై.వై.కాలనీలో నివాసముంటున్నాను. మా ఇంటి వద్ద నుండి ఆర్టీసీ డిపో వద్ద గల మెడికల్ షాపు వద్దకు మందుల కోసం వెళ్ళియున్నాను. మందులు కొనుకొని బ్యాగ్ చూసుకొనగా కనిపించలేదు. ఆ బ్యాగ్‌లో నాకు సంబంధించిన ఇంటర్మీడియెట్ మరియు పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ వున్నవి. ఎంత వెతికిననూ ఆ బ్యాగ్, కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల బ్యాగ్‌ను, అందులో ఉన్న నా ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను క్రింది అడ్రస్సులో అందజేయగలరని ప్రార్థించుచున్నాను.

బూతం రవి తండ్రి వెంకటి
వై.వై.కాలనీ, జగ్గయ్యపేట. ఎన్టీఆర్‌జిల్లా
సెల్ : 7981378498.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఫ్లెక్సీలు తక్షణమే తొలగించాలి

విశాలాంధ్ర- పెనుగంచిప్రోలు: మండలంలోని అనిగండ్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోఏర్పాటు చేసిన డిజిటల్ , ప్లాస్టిక్ ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని సంబంధిత వ్యక్తులకునోటీసులు అందజేసినట్టు సర్పంచ్ బి .జ్యోతి బ్రహ్మం తెలిపారు. నవంబర్ 1 నుంచి ఫ్లెక్సీలను నిషేధిస్తున్నట్టు చెప్పారు. సెక్రటరీ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

18 మంది క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - పె ను గం చి ప్రో లు : జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికల్లో పెనుగంచిప్రోలు కె.వి.ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడాకారులు కబడ్డీ, ఖోఖో,వాలీబాల్, బ్యాడ్మింటన్, విభాగాల్లో 18 మంది క్రీడాకారులు ప్రతిభ చూపినట్టు ప్రధానోపాధ్యాయులు జలజ తెలిపారు. ఉపాధ్యాయ కార్యదర్శి రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు వివి.రమణ, బాబు ప్రసాద్ క్రీడాకారులను అభినందించారు.

జిల్లాస్థాయి ఆటల పోటీలకు...

విశాలాంధ్ర-వీరులపాడు: నందిగామ నియోజకవర్గ సెకండరీ పాఠశాలల ఆటల పోటీలను 27,28 తేదీల్లో నందిగామలో నిర్వహించగా జుజ్జూరు గ్రామ జడ్పీహెచ్ పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థినులు జిల్లాస్థాయి ఆటల పోటీలకి ఎంపికైనట్లు పిడి వై వి నారాయణ. ఎంపికైన విద్యార్థినులకు ప్రధానోపాధ్యాయురాలు బిహెచ్ పద్మావతి, పిడి వై వి నారాయణ, విద్య కమిటీ చైర్మన్ కె.మధు శుభాకాంక్షలు తెలిపారు.

తిరుపతమ్మ సేవలో అధికారులు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని పలువురు విఐపి అధికారులు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్టేట్ సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ హర్షవర్ధన్, లేబర్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ యోగానంద శ్రీనివాసరావు, మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి చెందిన ఎస్ ఈ తిరుమలరావు, మోహన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ గోపీనాథ్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందజేయగా ఆలయ చైర్మన్ ఇంజన్ చెన్నకేశవరావు దుశ్శాలు వాళ్ళతో సత్కరించి అమ్మవారి ప్రసాదాల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మర్రిపోయిన వెంకటరమణ. ఆలయ ఇన్స్పెక్టర్ బొద్దుల కృష్ణ పాల్గొన్నారు.

వ్యాయామం తప్పనిసరి

విశాలాంధ్ర-వీరులపాడు: డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆదేశానుసారం ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రం వీరులపాడు గ్రామంలో ఇంచార్జ్ ఎంఈఓ ఎల్.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిట్ ఇండియా రన్ కార్యక్రమంలో జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులతో పాటు మండల తహశీల్దార్ జి.విక్టర్ బాబు రన్ లో పాల్గొన్నారు.తహశీల్దార్ మాట్లాడుతూ ఫిట్‌నెస్‌ను మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా చేయటమే హిట్ ఇండియా రన్ మిషన్ లక్ష్యమని, ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా రోజు 20 నుంచి 30 నిమిషాల శారీరక శ్రమ చేయాలని,అప్పుడే మనమందరం ఆరోగ్యంగా ఉంటామని విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తహశీల్దార్ జి విక్టర్ బాబు, మండల విద్యాధికారి నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాసరావు విద్యార్థులతో మమేకమై ఫిట్ ఇండియా రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ-క్రాప్ ముసాయిదా జాబితా సిద్ధం

విశాలాంధ్ర-వీరులపాడు: ప్రతి రైతు ఈ-క్రాప్ ఖరీఫ్ 2022 ముసాయిదా జాబితా లో తమ పంట వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని వ్యవసాయ అధికారి బి. జోగేంద్ర ప్రసాద్ శనివారం తెలిపారు. ఈ-క్రాప్ ఖరీఫ్ 2022 ముసాయిదా జాబితాను రైతు భరోసా కేంద్రాలలో మరియు గ్రామ సచివలయాలలో ఉంచామని,ప్రతి రైతు తమ యొక్క పంట వివరాలు అయిన సాగు చేసిన పంట రకం, నీటి సదుపాయం, విస్తీర్ణం ,తదితర వివరాలను సరి చూసుకోవాలి రైతులకు తెలిపారు.ఇందులో పొరపాట్లు ఉంటే అర్జీ రూపంలో సంబంధిత రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 31 వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ప్రతి రైతు జాబితాలో తమ పంట వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పొరపాట్లను సరిచేసుకోవడానికి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బి.జోగేంద్ర ప్రసాద్ రైతులను కోరారు.

BEFORE THE DY.REGISTRAR OF CHITS / ARBITRATOR AT : NALGONDA
DISPUTE NO. 214 OF 2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt Ltd., Miryalaguda Branch. Rep.by its Manager/ Foreman **- Disputant**

AND

B.LAKSHMAN & others **- Opponents**

To
07. Mr. Chapa Balakoteswara Rao, S/o. Ch.Venkateswara Rao, Age:51 Years, Occ: Transport Business, Kanchikacherla. R/o. H.No. 10-182, Hanumanpet, Kanchikacherla. Krishna Dt. Pin: 521180. **- Opponents.**

Whereas the above named disputant filed the above dispute for **Rs.9.52,565-00** against all the Opponents for non payment of subscriptions U/s.Chit Funds Act, 1982 You are hereby required to appear before the Deputy Registrar/Arbitrator, Nalgonda in person or through a pleader, **on 07-11-2022 at 11-00 A.M.at** District Registrar Office. Municipal Complex at Nalgonda, as to show-cause why this application should not be complied with. Also take notice that in default of your appearance on the above mentioned date and time the case will be disposed off on its merits as exparte.

"By order of the Dy. Registrar of Chits/Arbitrator".

DY.REGISTRAR OF CHITS/ ARBITRATOR NALGONDA. DISTRICT REGISTRAR OFFICE. MUNCIPAL COMPLEX. NALGONDA.

పుట్టలో పాలుపోసి
మొక్కుబడుల చెల్లింపు

విశాలాంధ్ర- కంచికచర్ల: నాగుల చవితి పర్వదిన వేడుకలు శనివారం కంచికచర్లలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జుజ్జూరు రోడ్డు లోని నాగేంద్ర స్వామి పుట్ట లో భక్తులు పాలు పోసి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. తెల్లవారుజామున నుండే భక్తులు నాగేంద్ర స్వామి పుట్ట వద్ద పొంగళ్ళు చేసి, పిల్లలకు చెవిప్రోగులు కుట్టించి, తలనీలాలు సమర్పించి, పుట్టలో పాలు పోసి నాగేంద్ర స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు పర్యవేక్షించారు. కంచికచర్ల యస్ ఐ సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది సేవలందించారు.

ఈ-క్రాప్ ముసాయిదా జాబితా

విశాలాంధ్ర- కంచికచర్ల: ఈ-క్రాప్ ఖరీఫ్ 2022 ముసాయిదా జాబితాను రైతు భరోసా కేంద్రాలలోను, గ్రామసచివలయాలలో ప్రదర్శించడమైందని కంచికచర్ల వ్యవసాయ అధికారి కె. విజయ కుమార్ తెలిపారు. రైతులు తమ పంట వివరాలు, సాగు చేసిన పంట రకం, నీటి సదుపాయం, విస్తీర్ణం, తదితర వివరాలను సరి చూసుకోవాలని ఆయన కోరారు. ప్రకటించిన జాబితాలో ఏమైనా పొరపాట్లు ఉంటే అర్జీ రూపంలో రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 31 వ తేదీ వరకు మాత్రమే సవరణలు చేసేందుక అవకాశం ఉందని, పొరపాట్లు సరిచేసుకోవడానికి ఇదే ఆఖరి అవకాశం కాబట్టి ప్రతి రైతు జాబితాలో తమ పంట వివరాలను క్షుణ్ణ%శీ%గా పరిశీలించుకోవాల్సినదిగా కోరారు. రైతులు ఈ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సినదిగా ఏవో విజయ కుమార్ రైతులను కోరారు.

మధురానగర్ ఆర్‌యుబీని
త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ నగర ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న మదురానగర్‌లోని రోడ్ అండర్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ కార్పోరేటర్ పిల్లి.లక్ష్మీతులసి శనివారం నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిక్ దినకర్ పండ్కర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి 3 ఏళ్లు దాటిందని తెలిపారు. మధురానగర్ రైల్వే స్టేషన్‌కు వచ్చే రైల్వే ప్రయాణికులు, స్థానిక 29, 31 డివిజన్‌ల ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో అంబులేన్సులు సరైన మార్గం లేక రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

క్యాన్సర్ వైద్యులు రాజా రామన్‌కు
సింహాద్రి స్మారక పురస్కారం

విశాలాంధ్ర- అవనిగడ్డ: చెన్నైకి చెందిన ప్రముఖ క్యాన్సర్ వైద్యులు రాజా రామన్ కు దివంగత మంత్రి సింహాద్రి సత్యనారాయణరావు స్మారక పురస్కారాన్ని శనివారం అందజేశారు. తిరుపతి వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు జరిగిన కార్యక్రమంలో స్విమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగమ్మ చేతుల మీదుగా రాజా రామన్ పురస్కారాన్ని అందుకున్నారు. తొలుత సింహాద్రి సత్యనారాయణరావు చిత్రపటానికి మంగమ్మ, రాజారామన్, ప్రముఖ క్యాన్సర్ వైద్యులు సింహాద్రి చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ రాజకీయాల్లో ఎంతో నీతి నిజాయితీతో మెలిగిన సింహాద్రి సత్యనారాయణ జీవితం నాయకులకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి రామ్ చరణ్ పాల్గొన్నారు.

రైతాంగ ప్రయోజనాలకు
విద్యుత్ బిల్లు విఘాతం

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణ పేరుతో తీసుకొచ్చిన 2023 విద్యుత్ బిల్లు రైతాంగ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయని ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈ సమావేశానికి టి.బాబురావు అధ్యక్షత వహించారు. రానున్న రోజుల్లో రైతులు, విద్యుత్ విని యోగదారుల మీద తీవ్ర భారం పడుతుందన్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చే రాష్ట్రాల మీద ఒత్తిడి తెచ్చి, ఉచిత విద్యుత్ రద్దుకు కేంద్ర ప్రభుత్వం ప్రయ త్నిస్తుందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 22 ద్వారా రాష్ట్రంలో 18 లక్షల వ్యవ సాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే పని ప్రారం భించిందని ప్రసాద్ అన్నారు. ఇందుకోసం రూ.6 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నారని, రైతులను మోసం చేసి ఉచిత విద్యుత్‌కు మంగళం పాడే ప్రయ త్నం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. యూపీఏ ప్రభుత్వంలో ఎంఎస్ స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేయకపోవడం వల్ల రైతాంగం ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల రేట్లు నియంత్రించే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో రైతులు పంట విరామం ప్రకటించారన్నారు. పొలాల్లో విద్యుత్ షాక్ గురై మృతి చెందిన రైతు కుటుంబాలను పట్టించు కునే నాధుడు లేడన్నారు. విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్ సుబాబుల్, జామా యిల్ రైతులకు టన్నుకు రూ.5 వేలు మద్దతు ధర ఇస్తామని ప్రకటించి మోసం చేశా రన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలపై దేశవ్యాప్తంగా అన్ని రైతు సంఘాలను కూడ గట్టి రాష్ట్రాల్లో గవర్నర్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతు న్నామన్నారు. రైతాంగ ప్రయోజనాల దృశ్య రైతుల ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో సుబాబు, జామాయిల్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వి.హనుమారెడ్డి, మిర్చి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునునూరు రమేష్ బాబు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము, పల్నాడు జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, వైదన వెంకట్‌లు పాల్గొన్నారు.

మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల కొత్త లాకుల వద్ద శనివారం మృత్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర మత్యకార సంఘం కార్యదర్శి మోపిదేవి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. సమితి విద్య, వైద్యం, భక్తి, గ్రంథాలయం, మత్స్యకార, స్వయం ఉపాధి ఆటలపై పని చేస్తుందన్నారు. గ్రామాల్లో మత్స్యకార సమస్యలను పై వివరాలు అడిగి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అడిగి తెలుసుకుంటున్నామన్నారు. జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులుగా బొమ్మిడి వెంకటేశ్వరావు ఎన్నుకున్నామన్నారు. బ్రహ్మనందం, వెంకటేశ్వర రావు, తిమ్మ శంకర్రావు, వల్లభనేని శేషగిరి పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో
పంటల వివరాల జాబితా

ఎ.కొండూరు- విశా లాంధ్ర: మండలంలోని అన్ని గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లో ఈ క్రాప్ ఈ కేవైసీ చేయించుకున్న రైతుల, పంటల వివరాలను గ్రామ సచివాలయాలు రైతుభరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కొరకు ముసాయిదా జాబితాను ప్రదర్శించినట్లు మండల వ్యవసాయాధికారి షేక్ టిప్పు సుల్తాన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రామచంద్రపురం రైతు భరోసా కేంద్రం వద్ద వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి, సర్పంచ్ ముచ్చు సీతయ్య చేతుల మీదగా ముసాయిదా జాబితాను ప్రదర్శించినట్లుతెలిపారు. 2022-23 కి గాను పంట నమోదు చేసిన రైతుల వివరాలను గ్రామ సచివాలయాల్లో రైతుభరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించినట్లు చెప్పారు.ప్రతి రైతు తమ వివరాలను సరిచూసుకోవాలని కోరారు. పంట సాగుదారుల పేర్లు, పంట పేరు, విస్తీర్ణంతదితర మార్పులు, చేర్పులకు చివరి అవకాశంగా జాబితాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 31 వరకు రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే రైతు భరోసా కేంద్రాల్లో తెలియజేయాలని స్పష్టం చేశారు. ఏఈఓ ఎ.రామచంద్రరావు రైతులు పాల్గొన్నారు.

భాగ్యరావుకు
'సామాజిక సేవా రత్న' అవార్డు

విశాలాంధ్ర,విజయ వాడ (గాంధీనగర్) : పద్మ భూషణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ ఆధ్వర్యంలో తెనాలిలో గుర్రం జాషువా విశిష్ట పురస్కారంగా సామాజిక సేవా రత్న అవార్డును డిబిఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్య రావు తెనాలిలో స్వీకరించారు.దళిత బహుజన హక్కుల ఉద్యమ రంగంలో ఆయన సుదీర్ఘంగా చేస్తున్న కృషికి గాను ఈ అవార్డును ఆయనకు జాషువా కళా పరిషత్ వారు ప్రదానం చేశారు. అవార్డు ప్రదానం చేసిన వారిలో ప్రముఖులు ఏపి రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ మందపాటి శేషగిరి రావు నాగార్జున యునివర్సిటీ విశ్రాంతి ఆచార్యులు గుజ్జార్లపూడి కృపాచారి,ప్రముఖ వాగ్గేయ కారులు, కవి, బుర్ర కథకులు పెద్దేటి యోహాను, రెడ్డి రమణమ్మ ఉన్నారు.ఈ కార్యక్రమంలో కళా పరిషత్ నాయకులు,కవులు, కళాకారులు.వివిధ సంస్థల నాయకులు కూడా పాల్గొన్నారు. సామాజిక సేవా రత్న అవార్డును స్వీకరించిన భాగ్యరావు అభినందనలు తెలిపారు.

రేపటి నుంచి 'అమ్మాయిగారు' ధారావాహిక

విశాలాంధ్ర-గుంటూరు : ఈ నెల 31వ తేది నుంచి జీ తెలుగులో ఒక విభిన్న కథాంశంతో 'అమ్మాయిగారు' ధారావాహిక ముందుకు రాబోతుంది. సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 9.30 గంటలకు ప్రసారం కానున్న ధారావాహికలో తండ్రి ప్రేమ కోసం తపన పడే కూతురు, కూతురిని దూరంగా పెట్టే తండ్రి, ఈ ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు ప్రతి ఒక్కరికి నచ్చుతాయని సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

కట్టెలేరు వంతెన పరిశీలన

విశాలాంధ్ర- గంపల గూడెం: కట్టెలేరుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం త్వరలో చేపడ తామని తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. గంపలగూడెం మండలం వి నగడప వద్ద కట్టే లేరు పై ధ్వంసం అయిన వంతెన రహదారిని ఎమ్మెల్యే రక్షణ నిధి ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ధ్వంసం అయిన వంతెన ప్రాంతంలో 20 లక్షల రూపాయలతో తాత్కాలిక రహదారి నిర్మాణానికి చేపట్టిన పనులను ఎమ్మెల్యే ఆర్ అండ్ బి అధికారులతో కలిసి ప్రజలకు వివరించారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 26 కోట్ల రూపాయలతో ఆర్థిక శాఖ వద్ద ప్రతిపాదనలో సిద్ధంగా ఉన్నాయని ,త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పనులను ప్రారంభిస్తామని తెలిపారు. చెరకు సర్సారెడ్డి, జి చెన్నకేశవరెడ్డి, మండల కన్వీనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, కొత్త గుండ్ల నరసింహారావు, గౌరసాని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి
సంజాయిషీ నోటీసు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలానికి చెందిన ఒక ఉపాధ్యాయురాలికి అధికారులు శనివారం సంజాయిషీ నోటీసు జారీ చేశారు. మండలంలోని వేమిరెడ్డిపల్లి మెయిన్ పాఠశాలలో విధులు నిర్వర్తించాల్సిన వి.మేరీరాణి 2017 నుంచి విధులకు గైర్హాజరు అవుతున్నారన్నారు. ఏళ్ల తరబడి గైర్హాజరువుతున్న విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించగా, వారి ఆదేశాల మేరకు సంజాయిషీ నోటీసు జారీ చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ఉపాధ్యాయ శిక్షణా
తరగతుల ముగింపు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: ఉపాధ్యాయులకు గత నాలుగురోజులుగా నిర్వహిస్తున్న ట్రెల్(టీచర్స్ ఎట్ రైట్ లెవల్) శిక్షణా తరగతులను శనివారం ముగించారు. 3,4,5 తరగతుల విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా విభజించి, వారికి బోధన సాగించే విధానాలపై శిక్షణనిచ్చినట్లు ఎమ్మీవో సీహెచ్.రామకృష్ణ తెలిపారు. పలువురు రీసోర్సుపర్సన్లు ఉపాధ్యాయులకు ఈ తరగతుల్లో శిక్షణనిచ్చారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-వీరులపాడు: పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని వీరులపాడు మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎస్సై సోమేశ్వరరావు శనివారం తెలిపారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు "సమాజంలో పోలీస్ పాత్ర" అనే అంశంపై విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ఎస్సై సోమేశ్వరరావు బహుమతి ప్రధానం చేశారు.

అవకాశవాదం వీడితేనే సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర - గుంటూరు : ప్రజలలో మార్పు వచ్చి సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ అవకాశవాదాన్ని విడనాడినప్పుడే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వైవీఎస్‌బీజీ పార్థసారథి తెలిపారు. స్థానిక విద్యానగర్ ఎక్స్‌టెన్షన్ ఏరియా సుగాలి కాల నీలో శనివారం న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీస్ క్యాంప్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై అవగాహన వుండాలని, సహజ న్యాయ సూత్రాలను గౌరవిస్తూ ఇతరులకు ఇబ్బం దులు కలిగించే పనులు చేయరాదని అన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వారి హక్కులకు భంగం కల్గినపుడు న్యాయ స్థానాలను ఆశ్రయించడంపై అవగాహన కల్పించడం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీస్ క్యాంపులు నిర్వహిస్తున్నామ న్నారు. బడుగు, బలహీన వర్గాలు నివసిస్తున్న ప్రాంత మైన సుగాలి కాలనీలో ఈ క్యాంపు నిర్వహించడం ద్వారా క్షేత్రస్థాయిలో వున్న సమస్యలను తెలుసుకొని వాటికి జిల్లా యంత్రాంగం సహకారంతో పరిష్కార మార్గం చూపిస్తారన్నారు. మనస్పర్థలు, పట్టుదల వల్ల కోర్టులలో కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయ న్నారు. గుంటూరు జిల్లాలోనే దాదాపు 88 వేల కేసుల వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆస్తి వివాదాలు, భార్యభర్తల మధ్య గొడవలు తదితర రాజీ పడదగ్గ కేసులు వీటిలో 40 వేల వరకు వున్నా యని, న్యాయ సేవాధికార సంస్థ కల్పిస్తున్న ఫ్రీ సెటిల్మెం టును సద్వినియోగపరచుకుని దారులు పరిష్కరిం చుకోవాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకు మారి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నల్గొండ నుంచి వలస వచ్చి రహదారుల ప్రక్కన నివసిస్తున్న 101 కుటుంబాలకు మున్సిపల్ అధికారులు అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో ఉన్న ఎకరా 2.46 సెంట్ల భూమిలో సుగాలి కాలనీని ఏర్పాటు చేసి ఇళ్ళు కేటాయించారన్నారు. తల్లితండ్రులు పిల్లలను చక్కగా చదివించి వారి భవిష్యత్తుకు మంచి బాట వేయాల న్నారు. అదనపు జిల్లా న్యాయమూర్తి, ఎస్పీ, ఎస్టీ స్పెషల్ కోర్టు జడ్జీ రామ్ గోపాల్ మాట్లా డుతూ పేదలకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేస్తున్నదని, వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫిజ్ మాట్లాడుతూ సుగాలి కాలనీలో బాల్య వివాహాలతో పాటు, భార్య భర్తల మధ్య గొడవలు, రాత్రి వేళ్లలో మద్యం త్రాగి ఆకతాయిల ఆగడాలపై పోలీసులు స్టేషన్లలో ఎక్కువగా కేసులు నమోదు అవుతున్నాయన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్ మాట్లాడుతూ న్యాయ సేవలు అవసరమైన వారికి చట్టాలపై అవగాహన కల్పించి ఉచితంగా న్యాయ సహాయం అందించేం దుకు న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుందన్నారు. నగర కమీషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ సుగాలి కాలనీ లో సీసీ రోడ్ల ఏర్పాటుకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఏవైనా సమస్యలు వుంటే స్థానిక సచివాల యాల్లో దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిష్కరి స్తారన్నారు. డీఆర్డీఏ పీడీ హరిహ రనాథ్, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, సుగాలి కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

'షాదీ తోఫా' నిబంధనలు రద్దు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : షాదీ కా తోఫా పథకానికి విధించిన కఠిన నిబంధనలు తక్షణమే రద్దు చేయా లంటూ ముస్లిం మైనారిటీల మహాధర్నా పేరిట శని వారం గుంటూరు జిల్లా కలక్టరేట్ ఎదుట జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేప ట్టింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మైనారిటీ నాయకులు షేక్ నాయుబ్ కమాల్ మాట్లాడుతూ గత ఎన్ని కల్లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ముస్లింలు వైసీపీని నమ్మి 151 సీట్లు రావటంలో కీలకపాత్ర వహించారన్నారు. ముస్లింలకు ఒక్క పార్లమెంట్ సీటు ఇవ్వకపోయినా జగన్ రెడ్డి చెప్పిన మాయమాటలను గుడ్డిగా నమ్మిన ముస్లింలను నిలు వునా నమ్మించి వంచించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. పేద ముస్లిం బిడ్డల పెళ్లికోసం గత ప్రభుత్వం ఇచ్చిన యాభై వేల తోడు మరో యాభై వేలు ఇస్తానంటూ ఎంతో నమ్మకంగా ఇచ్చారని ఇప్పటివరకు ఒక్క ముస్లిం బిడ్డకి కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. ముస్లింలకు జరుగుతున్న అన్యాయంపై నోరు మెదపని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాలాంటి నేతలు ముస్లిం ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి షేక్ జిలాని మాట్లాడుతూ ముస్లింలపై జగన్ రెడ్డి చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలను రాజకీ యంగా, సామాజికంగా జగన్ రెడ్డి అణగదొక్కు తున్నారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వేణు గోపాల రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వడ్రాణం మార్కండేయబాబు, బండారు రవికాంత్, చిల్లపల్లి శ్రీనివాస్, ఇస్లాం భేగ్, పార్వతి నాయుడు, పద్మావతి, లక్ష్మీ దుర్గ, బిట్రగుంట మల్లిక, విజయలక్ష్మి, ఉప్పు వెంకట రత్తయ్య, అడపా మాణిక్యాలరావు, కిరణ్, నారదాసు ప్రసాద్, నెరేళ్ల సురేష్, ఖాసీం సైదా, తవిటి భావన్నారాయణ, కోమలి, జ్యోతి, అనసూయ, నాగలక్ష్మి, హరి చందన తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభల్లో
ప్రజానాట్య మండలికి విశేష గుర్తింపు

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ 24వ జాతీయ మహాసభల సందర్భంగా ప్రజానాట్య మండలి విజయవాడ నగర శాఖ నిర్వహించిన కార్యక్రమాలు, పని విధానానికి మంచి గుర్తింపు వచ్చిందని సీపీఐ నగర శాఖ సహాయ కార్యదర్శి ప్రజానాట్య మండలి నగర ఇన్‌చార్జ్ లంక దుర్గారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి విజయవాడ నగర శాఖ సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి నగర అధ్యక్షులు ఎస్కే నజీర్ అధ్యక్షతన దాసరిభవన్‌లో శనివారం ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లంక దుర్గారావు మాట్లాడుతూ నగరంలో జరిగిన నాటికల ప్రదర్శనలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. అదే విధంగా ప్రతినిధుల సమావేశంలో ప్రదర్శించిన 'మైమ్' నాటకానికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా అభినందనలు వచ్చాయని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలను విజయవడ ప్రజానాట్య మండలి వారే ప్రదర్శించారనే పేరు ప్రఖ్యాతలు రావటం శుభపరిణామం అన్నారు. ఈ గుర్తింపు కొనసాగించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విజయవాడలో జరిగిన 24వ జాతీయ మహాసభలను పురస్కరించుకొని నగర ప్రజానాట్యమండలి మహాసభకు ముందు గత 20 రోజులుగా నగరంలో ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది అలాగే నగరంలో అనేక డివిజన్‌లలోప్రచారం నిర్వహిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కొన్ని స్కిట్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శనలో నగర కళాకారులు ప్రజానాట్యమండలి నాయకులు ఇతర డివిజన్ పార్టీ నాయకులు అలాగే రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి పెంచలయ్య కూడా సహకరించడం జరిగినది. ఈ అంశాలపై ప్రజానాట్య మండలి సభ్యులు వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నగర గౌరవ అధ్యక్షులు కె.వి భాస్కర్ రావు, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి డి సూరిబాబు, చిన్నప్ప, రైల్వే రంగారావు, ఎస్ కే భాష తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా విజయవాడ సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌ను విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆసక్తిగా తిలకించారు. పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వినియోగించే అత్యాధునిక ఆయుధాలు, పనిముట్లు నేర దర్యాప్తు విధానం తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. బాంబ్ డిస్పోజబుల్, ఫింగర్ ప్రింట్, ప్రమాదాలు జరిగినప్పుడు రెస్క్యూ చేసే పద్ధతులు, డాగ్స్ స్క్వాడ్ బృందాలు, ఆయుధాల విడి భాగాల గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నాన ఘాట్ల పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్: కార్తీక మాసం సందర్భంగా నగరంలోని నగరపోలీస్ కమీషనర్, కాంతి రాణా టాటా, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి.శ్రీనివాస్ ఇతర అధికారులతో కలిసి నగరంలోని దుర్గాఘాట్, భవానీఘాట్, పున్నమి ఘాట్‌లను పరిశీలించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చర్చించి అన్ని శాఖల అధికారులకు సూచనలు చేశారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయంతో నదిలో లోతు తెలుసుకుని ప్రవాహవేగం, ఫెన్సింగ్ ఏర్పాట్లు, తగు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు
జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : కృష్ణాజిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ బాలబాలికల జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి దారం నవీన్ కుమార్ తెలిపారు. ఎంపికైన జట్లు నవంబర్ 11 నుండి 13 వరకు గుంటూరులో జరుగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. బాలుర విభాగంలో ఎస్.చరణ్ తేజ్, డి.లోహేంద్ర బాబు, ఎమ్.రేవంత్, సి.జి.ఆకాష్, మనన్ జైన్, ఎమ్.సాయి దరహాస్, ఎమ్.సూర్య తేజశ్విన్, టి.రాఘవ్, బాలికల విభాగంలో ఎస్.యశస్వి, పి.యుతిక, పి.లావణ్య, ఎమ్.భావన, వై.వి.అక్షయ, ఎస్.గీతిక, సి.హెచ్.గీత ప్రీతి, జి. శ్వేతలు ఎంపికయ్యారు.

పోలీసుల అదుపులో మందు బాబులు

విశాలాంధ్ర పెడన : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి వలన స్థానికంగా ఉండే ప్రజలకు ఇబ్బంది కలగడమే కాక మహిళలపై నేరాలు జరిగేందుకు అవకాశం ఉంది కనుక వారందరిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. అందులో భాగంగా పబ్లిక్ ప్లేసులో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న వారిని ఆరుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడమైందని పెడన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర కుమార్ తెలిపారు. ఇకపై ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై చట్టా ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

రుణ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-తెనాలి : ఆర్థిక అవసరాల దృష్ట్యా లోన్ యాప్‌ల నుండి డబ్బు అపుగా తీసుకుంటే ఆ తర్వాత ఎదురయ్యే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని, ఇలాంటి లోన్‌ల వలన కొన్ని ప్రాంతాల్లో ఆత్మహత్యలు జరుగుతున్నాయని గుంటూరు జిల్లా ఐటీ కోర్ ఇన్‌చార్జి పోలీస్ అధికారి వెంకట కృష్ణ చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం వివిధ అంశాలపై వారం వారం నిర్వహిస్తున్న అడగండి చెపుతాం చర్చా కార్యక్రమం శనివారం స్థానిక రత్న ఫార్చ్యూన్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. సినీ దర్శకుడు, కార్యక్రమ నిర్వాహకులు దిలీప్‌రాజా సమన్వయ కర్తగా వ్యవహరించారు. సెల్‌ఫోన్ నుండి వ్యక్తిగత సమాచారాన్ని కాంట్రాక్ట్స్, గ్యాలరీ, మీడియా, లోకేషన్, పర్మిషన్, ఆధార్, పాన్ కార్డు, ఓటీపీల ద్వారా సేకరించడం ఇలాంటి సైబర్ నేరగాళ్లు చేసే తొలి ప్రయత్నమని వెంకటకృష్ణ తెలిపారు. లోన్ యాప్‌లు సహజంగా వారం రోజుల్లో తిరిగి చెల్లించే విధంగా పది వేల రూపాయలకు ఏడు వేల రూపాయల నగదు ఇస్తారని, తిరిగి వారం రోజుల్లో చెల్లించకపోతే మరో వారం రోజులు రోజుకో విధంగా హింసి స్తారని చెప్పారు. ముందుగా బంధువులకు, స్నేహితులకు డబ్బు చెల్లించలేదని ఫోన్ కాంటాక్ట్స్‌లో ఉన్న అందరికీ మెజేస్ చేస్తారని, ఆ తర్వాత రోజున ఫోటో షేర్ చేస్తూ నపుంసకుడు అని మోసగాడు అని పరువు తీస్తారని వివరించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ రవీంద్ర కుమార్ చర్చలో పాల్గొంటూ ఆర్బీసి అనుమతి లేని లోన్ యాప్‌లు 600పైగా ఉన్నాయని చెప్పారు. సాధారణంగా బ్యాంకులు అపు తిరిగి చెల్లించే స్థితి ఉన్నవారికి మాత్రమే కొన్ని డాక్యుమెంట్లను తీసుకుని తక్కువ డ్డీకి అపులు ఇస్తారని అయితే లోన్ యాప్‌లు ఎలాంటి డాక్యు మెంట్లు అడగకుండానే అపులు ఇస్తామని వెంట పడుతున్నారంటే అందులో మోసం జరుగుతుందనే ఆలోచన ప్రజలకు రావా లని ఆయన సూచించారు. సైబర్ నేరాలపై నిరంతర నిఘా ఉందని తెలిపారు. తెలుగు లెక్చరర్ జి.ఎఫ్.కిరణ్‌కుమార్, పినపాటి సురేష్‌బాబు, కొక్కిలిగడ్డ కిరణ్‌కుమార్, మన్నే సత్యనారాయణ, యోగానందలు అడిగిన ప్రశ్నలు అడిగారు.